## విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి

కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



4లో

ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 30 | మే | 2024 | పేజీలు : 4

- ఆమెది హత్య..! లేక ఆత్మహత్య..?
- తేలని నిజాలు.. నిగ్గు తేల్చలేని అధికారులు..
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలంటున్న ఆదివాసి సంఘాలు..
- ప్రాణానికి రూ.25 లక్షలు వెలకట్టారని యజమాన్యం పై ఆరోపణలు..





# వీడని కారుణ్య... మిస్టరీ..?

2లో

75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎంతోమంది విద్యార్థినుల హత్యలు.. ఆత్మహత్యలు మిస్టరీలుగానే మిగిలిపోయాయి. ఇందుకు కారణాలు ఏమైనాప్పటికీ చట్టాల్లో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకుని కొందరు తప్పించుకుంటే మరికొందరు డబ్బు ఎరచూపి తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. అంతేకాక చనిపోయింది.... ఏ కులపు అమ్మాయి.. కులాన్ని బట్టి కూడా మాన, ప్రాణాలకు విలువ కట్టే రోజులు వచ్చేశాయి. పశువుల రక్షణకై పోరాడే ఈ దేశానా దళిత ఆడపిల్లల మానప్రాణాలకు రక్షణ ఎక్కడ దొరుకుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

## గ్రూప్ - 1 పరీక్ష ఏర్పాట్లపై... అధికారులతో కలెక్టర్ సమీక్ష

- 8875 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు
- 21 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి:** బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ పై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 8875 మంది పరీక్షలు హాజరుకానున్నారని, ఇందు కుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళానికి గురి కాకుండా  కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్షా కేంద్రం లోపలకు వెళ్ళు విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన

మిగతా 2 లో..





## ఇసుక అక్రమ రవాణా.. ట్రాక్టర్ల పట్టివేత



● వివరాలు 3లో

# వీడని కారుణ్య మిస్టరీ..

భద్రాచలం, మే 29, ప్రజాజ్యోతి

భద్రాచలం మారుతి నర్సింగ్ కళాశాలలో అనుమానాస్పద మృతి చెందిన కారుణ్య మరణం ఇంకా మిస్టరీగానే మిగిలిపోయింది. కారుణ్యది హత్య.! లేక ఆత్మహత్య.? అనే అంశంపై ఇంకా సందిగ్ధం వీడడం లేదు. ఆమె ఆత్మహత్య చేసుకుంది అని మరణ వాంగ్మూల ఆధారాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ సాక్షాత్తు కారుణ్య ఆత్మ ప్రత్యక్షమై ఆత్మహత్య చేసుకున్నానని చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. నిజాలను కాల్చేసి నిస్తురాలను ఉత్పన్నం చేస్తూ కేసును తప్పుదోవ పట్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కారుణ్య మరణాన్ని మొదటి నుండి గమనిస్తే ప్రతి విషయంలోనూ ఏదో అనుమానించాల్సిందే అనే భావన ప్రతి ఒక్క విద్యార్థి లో తలెత్తుతోంది. అందుకు కారణాలు లేకపోలేదు గతంలో సైతం కళాశాలలో విద్యార్థుల పై వేధింపులు జరిగాయని, ఎంతోమంది విద్యార్థులు తమ గోడు ఎవరితో చెప్పుకోలేక తమలో తామే కృంగిపోయారని పలువురు తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఘటన జరిగి వారం రోజులు అవుతున్నప్పటికీ కేసులో పురోగతి లేకపోవడం, రోజుకో కొత్తకోణం తెరపైకి వస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మానవ మృగాలను కేసు నుండి తప్పించేందుకు హత్యను ఆత్మహత్యగా మలచే కుట్రలు జరుగుతున్నాయని, కాలేజీ యాజమాన్యం ప్రశ్నించే ప్రతి ఒక్కరిని డబ్బు మూటలతో కొనేస్తూ ఈ కేసు నుండి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, విద్యార్థి ప్రాణానికి 25 లక్షలు వెలకట్టి శవ రాజకీయాలు చేస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. అగ్రకులాలకు సంబంధించిన ఆడపిల్లలకు ఏదైనా జరిగితే దిక్కులు పెక్కటిల్లెల గందరగోళం చేసే నాయకులు ఒక దళిత విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందితే ఎందుకు నోరు మెదపటం లేదని దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. రోజులు గడిచి పోతుంటే ఎవ్వరూ పట్టించుకోరు.. ఆ తర్వాత ఎలాగైనా తప్పించుకోవచ్చని ఆలోచనలో కాలేజీ యాజమాన్యం ఉందని తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని, ఇది కచ్చితంగా హత్యేనని దీనికి కారకులైన వారిని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి కారుణ్య మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ విద్యార్థి సంఘాలు, దళిత గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కారుణ్య మృతి మిస్టరీ పై...
# భగ్గుమంటున్న ఆదివాసీ సంఘాలు








భద్రాచలం,మే 29, ప్రజాజ్యోతి

నర్సింగ్ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, మారుతీ పారామెడికల్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జెఏసి, హ్యూమన్ రైట్స్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం ఐటిడిఎ ఎదుట నిరసన చేపట్టారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన ఒక ఆడబిడ్డ అనుమానాస్పదంగా మరణిస్తే ప్రభుత్వ యంత్రాంగం తమకేమీ పట్టనట్లుగా ఉండడం శోచనీయమన్నారు. అగ్రవర్ణాలకు ఏదైనా అన్యాయం జరిగితే నిందితులను ఎన్కౌంటర్లు చేసారని మరి కారుణ్య మృతిపై ఎందుకు సరైన విచారణ కూడా జరగడంలేదని ప్రశ్నించారు. మారుతి కళాశాల యాజమాన్యం ఒక్క అనుమతితో మూడు కళాశా లలు నడుపుతున్నదని తక్షణమే ఆ కళాశాలను సీజ్ చేయాలని కోరారు.. భద్రాచలంలో మారుతీ మెడికల్ కళాశాలలో మే 23వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన కారుణ్య మరణం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుందని, కారుణ్య హత్య పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందని దీనికి మారుతి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా మహాజన సోషలిస్ట్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లత డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణం సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో బుధవారం పిడియస్‌యూ భద్రా చలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతీ మెడికల్ కళాశాలలో గడిచిన 10 యేండ్ల కాలంలో దళిత ఆదివాసి కుటుంబా లకు చెందిన విద్యార్థినిలు లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతూ అత్యాచా రాలకు గురవుతున్నారు అని వారు ఆరోపించారు. మారుతి కళాశాలలో గతంలో జరిగిన మరణాల పట్ల కళాశాల సిబ్బంది, యాజమాన్య పాత్ర పై అనేక అనుమానాలు ఉన్నా సమగ్ర విచారణ జరగక పోవడంతో ఈ నిర్లక్ష్యపు కారణాలవల్ల నేడు విద్యార్థిని కారుణ్య మృతికి బలమైన కారణాలు అయ్యాయని వారు తెలిపారు. గతంలో మాదిరిగానే కారుణ్య మృతి రహస్యాలను కూడా బయటకు పొక్కకుండా కళాశాల యాజమాన్యం తమకు ఉన్న ఆర్థిక రాజకీయ అంగ బలాన్ని ఆసరాగా చేసుకుని కారుణ్య మృతిని పలు విధాలుగా తప్పు దోవ పట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలను కొనసాగిస్తు న్నారు. ఈ క్రమంలోనే భద్రాచలం పట్టణం నడి ఒడ్డున మా బిడ్డ మృతికి మారుతి కళాశాల యాజమాన్యమే కారణం అని కారుణ్య తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆవేదనకు లోనై మాకు న్యాయం చేయండి అని వేడుకున్న వారిని తప్పుడు మార్గంలో వారికి డబ్బు ఎరవేసి వారి నోరులను కట్టివేశారని తెలిపారు. మీడియా సాక్షిగా వారు మా బిడ్డ మరణానికి మారుతి కళాశాల యాజమాన్యమే అని పలు రకాల వీడియోలు మన ముందు ఉన్నప్పటికీ రాత్రికి రాత్రే బాధితులతో తప్పుడు సాక్షాలను సృష్టించి బయటి సమాజానికి రాతపూర్వకంగా వారి బిడ్డ మరణా నికి కళాశాల యాజమానికి ఏమి సంబంధం లేదని చెప్పించిన తీరు తీవ్ర ఆవేదన కలిగిస్తుందని వారు తెలిపారు. బాధిత కుటుంబం క్రిస్టియన్ మతానికి సంబంధించిన వారని, వారి సాంప్రదాయం ప్రకారం మృతదేహాన్ని బాక్స్‌లో పెట్టి పూడ్చి పెట్టాలి కాని భవిష్యత్తులో ఎటువంటి సాక్షాధారాలు లభించకుండా డెడ్ బాడీని మారుతి కళాశాల ఒత్తిడి మేరకు మంటల్లో దహనం చేశారని తెలిపారు. బాధిత కుటుంబం తో రహస్య ఒప్పందాలు చేసుకొని వారిని బయటికి రానియకుండా చేసినా జరిగిన సంఘటన అత్యంత దారుణమైనదని భవిష్యత్తులో మరొక విద్యార్థి ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోకుండా చర్యలు చేపట్టే విధంగా ఉండడం కోసమే పి డి ఎస్ యు, దళిత సంఘాలు కారుణ్య మృతిపై సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. విద్యార్థి సంఘాలు, దళిత సంఘాలు చేసే న్యాయ పోరాటానికి భద్రాచలం పట్టణ ప్రముఖులు, ప్రజాసామిక వాదులు, మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు శివాజీ ,ఏజెన్సీ దళిత శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్, అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను,కొంచర్ల కుమారి, గద్దల కృష్ణవేణి,ఎస్కే సల్మా, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, పింగళి నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

తర్వాతనే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. జూన్ 9 న 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని, 10 గంటలకి పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయ్యాలని ఆదేశించారు. అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాలలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తే ఎలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పటిష్టమైన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, కేంద్రాల వద్దకు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల కిటికీలు వద్ద నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఈ విధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజ్ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపర్డెంట్లు సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజు, డి.ఎస్.పి రెహమాన్, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్పాట్ బృందాలు మరియు రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

*ఇల్లందు, మే 29, ప్రజాజ్యోతి:*



జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ కోరారు. బుధవారం ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని గనులు, విభాగాలలో నిర్వహించాలని సూచించారు. ముందుగా జియం కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి, వివిధ కార్యక్రమాలు నిర్వహించుకొని, జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జేకే కాలనీలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ వరకు తెలంగాణ పరుగును నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ వేడుకల్లో సింగరేణి సేవా సభ్యులు, స్థానిక మహిళలతో తెలంగాణ రుచులు, తినుబండారాల స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, జెకె ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ఐఈడి ఇంజనీర్ గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, అధికారులు ధనుంజయ రెడ్డి, క్రిస్టపర్, యూసఫ్, మహేష్, అంజి రెడ్డి, పవన్ కుమార్, నాగేశ్వరరావు, కృష్ణ, సుధాకర్, సాయి స్వరూప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్రచారంలో ఖాజా గౌస్



*ఇల్లందు, మే 29, ప్రజాజ్యోతి:*

పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమరేందర్ సింగ్ రాజా గెలుపు కోసం బుధవారం కో – అబ్జర్వర్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ ప్రచారం నిర్వహించారు. యంపి ఆర్ఎస్ ఏఐసిసి మైనారిటీ విభాగ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి, పంజాబ్ పీసీసీ కార్యదర్శి సుశీల్ మల్హోత్రా లతో కలిసి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారానికి ముందుగా జరిగిన కార్యక్రమంలో పంజాబ్ ఎన్నికల కో– అబ్జర్వర్ ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ప్రముఖులు వేదికపైకి సాధారణంగా ఆహ్వానించారు. పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థి అమరేందర్ సింగ్ రాజా గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. పంజాబ్ రాష్ట్రంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అక్కడి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు.

# లారీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు రూరల్, మే 29, ప్రజాజ్యోతి:*



మణుగూరు 14&16 డ్రైవర్స్ టిప్పర్స్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శ్యామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీకి అధ్యక్షులుగా నెల్లూరినాగేశ్వరరావు , అధ్యక్షులుగా శ్యామ్ కుమార్, కార్యదర్శిగా పి సతీష్, ట్రెజరర్ ముత్తయ్య ను వీరితోపాటు ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిగా మరికొంత మంది ఆఫీస్ బ్యారర్లు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో లారీ యజమానుల అసోసియేషన్ వెల్ఫేర్ సంఘం వారు మౌఖికంగా ఒప్పుకున్న ఒప్పందాన్ని అగ్రిమెంట్ రూపంలో చేయాలని ఓనర్ల సంక్షేమంతో పాటు డ్రైవర్ల సంక్షేమం కోసం తగు కృషి చేయాలని పని భారాన్ని తగ్గించాలని కోరుతూ తీర్మానం చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, సాంబశివరావు బి వెంకన్న, యామంకి సాంబయ్య, నెల్లూరి కోటేశ్వరరావు, జి సతీష్, కమిటీ సభ్యులు ఆర్ రంజిత్. జి వీరు. సిహెచ్ జగదీష్, ఆర్ తిరుపతి డి వేణు. జి నాగరాజు. కే సాయిబాబు ఎండి రషీద్ జి దుర్గారావు జి బి సింగ్. పి. ప్రభాకర్ డి రమేష్ బాబు మరి కొంతమంది డ్రైవర్లు ఈ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు తమ్మిశెట్టి వైద్యానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

*ఇల్లందు, మే 29, ప్రజాజ్యోతి:*



సీనియర్ పాత్రికేయులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో ఖమ్మంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో అపస్మారక స్థితిలో అడ్మిట్ కావడం తో ఆయన అనారోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని టీయూడబ్ల్యూ యుజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆది నారాయణ, చిర్రా రవిలు బుధవారం తమ్మిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన సతీమణి రమాదేవికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రెస్ అకాడెమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజె వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, జాయింట్ సెక్రెటరీ మేకల కళ్యాణ్ చక్రవర్తి లు తమ్మిశెట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యూనియన్ జిల్లా నాయకత్వం హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి వెంకటేశ్వర్లు ఆరోగ్యం మెరుగు పడేలా చూసుకోవాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ... నిరంతర ప్రక్రియ



*మణుగూరు రూరల్, మే 29, ప్రజాజ్యోతి:*

కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ విభాగ డైరెక్టర్, సైంటిస్టు ఐ ఆర్ ఓ ఎం ఓ ఈఎఫ్ సి సి కత్తుల తరుణ్ కుమార్ తమ అధికారిక పర్యటనలో భాగంగా బుధవారం మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసి ఇంచార్జ్ ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ , జిఎం కార్పొరేట (ఎన్విరానమెంట్) జేవిఎల్ గణపతి మరియు సంబంధిత అధికారులతో కలిసి పికెఓసిట మరియు కేపియూజి గనులను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా డైరెక్టర్, సైంటిస్టు ఐ ఆర్ ఓ ఎం ఓ ఈఎఫ్డ సి సి కత్తుల తరుణ్ కుమార్ పికెఓసిట, కేపియూజి గని అధికారులచే సాదర స్వాగతం అందుకొని పికెఓసి వ్యూ పాయింట్ నుండి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. గనులలోని పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం జరిగింది. అలాగే పికెఓసి &కేపియూజి గని ప్రాంత మంతా పర్యటించి పర్యావరణ పరిరక్షణ నిబంధనలను అమలు పరుస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి పని ప్రదేశాలలో మరింత పటిష్టంగా పర్యావరణ పరిరక్షణ చర్యలు చేబట్టాలని సూచించారు. అనంతరం పికెఓసిం-2 సైట్ ఆఫీస్ నందు గల గార్డెన్ లో డైరెక్టర్, సైంటిస్టు కత్తుల తరుణ్ కుమార్ , జిఎం కార్పొరేట్(ఎన్విరానమెంట్) జేవిఎల్ గణపతి , మణుగూరు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ శ్రీ టి. లక్ష్మీపతి గౌడ్ మరియు ఇతర అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సెట్లింగ్ పాండ్స్, రాక్ టో వాల్స్, క్రషర్స్, బెల్ట్ కన్వేయర్స్, ఈటిపి, సి ఏ ఏ క్యూ ఎం ఎస్ విభాగాలను పరిశీలించారు. గని యొక్క గొర్రెపేట బండ్ ను మరియు మొక్కలు పెంచిన పద్ధతిని పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ , పిఓ కేపియూజి . వీరభద్రుడు , ప్రాజెక్ట్ మేనేజర్ పికెఓసిశ రాంబాబు , మేనేజర్ కొండాపురం శ్రీ బై రెడ్డి వెంకట్ రెడ్డి గారు, సేఫ్టీ అధికారి కొండాపురం మధు బాబు , ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస రావు , రవి కిరణ్, కార్పొరేట్ పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్, సిహెచ్ శ్రీనివాస్, సర్వే అధికారులు శ్రీ చిట్టా శ్రీనివాస్ శ్రీ సర్వర్ నబీ, ఫారెస్ట్ అధికారి బి కల్యాణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ల పట్టివేత



*బూర్గంపాడు, మే 29, ప్రజాజ్యోతి:*

గోదావరి నదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను బూర్గంపాడు పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండలం లో గోదావరి బ్రిడ్జి కింద ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సమాచారం అందుకున్న ఎస్సై సుమన్ తన సిబ్బందితో దాడిచేశారు. ఈ దాడుల్లో ఆరు ట్రాక్టర్లు పట్టుబడగా మరికొన్ని తప్పించుకున్నట్లు సమాచారం. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ఎస్సై సుమన్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత కొన్ని రోజులుగా ఇసుక మాఫియా ఇష్టానురీతిలో అక్రమ ఇసుక రవాణా సాగిస్తుండటంతో ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న పోలీసులు ఎట్టకేలకు ఇసుక అక్రమార్కులపై కొరఢా ఝుళిపించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చర్యలు చేపట్టారు.

# నార్లపాటిని పరామర్శించిన ఎమ్మెల్యే జారే

*అశ్వారావుపేట, మే 29, ప్రజాజ్యోతి:*



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయ మిత్రుడు, మంత్రి తుమ్మల అభిమాని నార్లపాటి రాజశేఖర్ ను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యే జారే ప్రమాదం జరిగిన తీరును రాజశేఖర్ ను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం తీసుకోవాలన్నారు. విశ్రాంతి తీసుకుంటూ త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజశేఖర్ ను పరామర్శించారు.

## రాబోయే వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

**- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి:**

బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్, జిల్లా మరియు ప్రాథమిక వైద్య కేంద్రం స్థాయిలో పాటు చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ వివరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా కేసుల నివారణ గురించి ఇంటింటిని సందర్శించి చివర కేసులను గుర్తించి, తగిన వైద్యం అందించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కారులను ఆదేశించారు. రాబోయ వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధి లో కాలువలు పూడిక తీయించాలని మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లలో పారిశుద్ధ సిబ్బంది తో కాలువ ల లో గల బురద తీయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ మాటాడుతూ డెంగ్యూ మరణాలు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రాధా మోహన్, డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ స్పందన, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఎస్ ప్రయివేటు కోల్ షాంపీలింగ్ కార్మికుల సమ్మె

**- వేతనాలు అందని వైనం**

**- పట్టించుకోని యాజమాన్యం**



**మణుగూరు, మే 29, ప్రజాజ్యోతి:**

సింగరేణి మణుగూరు ఏరియాలో కే సి ఎస్. కోల్ శాంపీలింగ్ ప్రయివేటు కంపినీలో 3rdపార్టీ కోల్ శాంపీలింగ్ చేస్తున్న కార్మికులకు గత రెండు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవతో కుటుంబ గడవడం కష్టంగా వుంది జీతాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు అధ్యక్షులు రాయల బిక్షం ఉపాధ్యక్షులు ఆదేర్ల సురేందర్ సీతా రాములు డిమాండ్ చేశారు. ఈరోజు నుండి జీతాలు చెల్లించే వరకు డ్యూటీ లు చేసే పరిస్థితి లేదని కార్మికులు ఐక్యంగా పోరాడాలి పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కే సీ ఎస్ కంపెని వెంటనే జీతాలు చెల్లించపోతే ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధం అన్నారు.

# విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి

## కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి:**

బుధవారం కొత్తగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖని నందు గల బుక్స్ గోడౌన్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పాఠ్య పుస్తకాల పంపి ణీ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, అక్కడి నుంచి అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు. మొత్తం 4,46,280 పాఠ్య పుస్తకా లను మండల కేంద్రాలకు చేరుకొని, అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్త కాలను మండల విద్యాధికారికి అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, యస్. కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ మరియు విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29, ప్రజాజ్యోతి:**

బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మరియు క్లినిక్ మరియు డయాగ్నొస్టిక్ సెంటర్ ,ఆయుర్వేదిక్, యునాని , హెూమియో, సిద్ధ, మరియు ఫిజియోథెరపీ క్లినిక్లు, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయి, మరియు ప్రతి హాస్పిటల్ ఐపి ,ఓపి, ఓటి, రిజిస్టర్స్, కేసు షీట్స్ మెయింటెన్ చేయాలి ,ప్రతి మూడు నెలలకి ఒకసారి జిల్లా వైద్యాధికారికి నమోదు ఐన వ్యాధులు పట్టిక పంపాలి, జిల్లాలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకొనబడును,జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డిస్టిక్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ద్వారా ప్రతి ఒక్క హాస్పటల్ ని తనిఖీ చేయాలని తెలియజేయడం జరిగినది, ప్రతి హాస్పిటల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్. జె .వి .ఎల్ శిరీష, డాక్టర్ .రవిబాబు డి .సి. హెచ్ .ఎస్. డాక్టర్ సుకృత, డాక్టర్ రాజకుమార్ ,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ం, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్స్ డాక్టర్. ఏ. భాస్కరరావు రంగారావు, సుదర్శన్ మరియు డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ వల్ల కలిగే ప్రయోజనాలు



***డ్రాగన్ ఫ్రూట్ టేస్ట్, దీనిలోని పోషక విలువల కారణంగా చాలా మంది ఈ పండు తినడానికి ఇష్టపడుతుంటారు. డ్రాగన్ ఫ్రూట్ పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పాలి. ఇందులో మీ శరీరానికి శక్తినిచ్చే ఫైబర్, ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీంతో పాటు బి1, బి2, బి3 విటమిన్లూ ఉంటాయి. తరచూ మన డైట్‌లో డ్రాగన్ ఫ్రూట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు.***

**ప్రజాజ్యోతి డెస్క్**

డ్రాగన్ ఫ్రూట్ ఈ మధ్య బాగా ఫేమస్ అయ్యింది. డ్రాగన్ ఫ్రూట్ టేస్ట్, దీనిలోని పోషక విలువల కారణంగా చాలా మంది ఈ పండు తినడానికి ఇష్టపడుతున్నారు. చూడటానికి పింక్ కలర్ ఎట్రాక్టివ్‌గా ఉంటుంది. దీనిలోపల గుంజు.. తెల్ల రంగులో ఉంటుంది. దీని టేస్ట్ కొంచెం తాటి ముంజలులా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌తో ఐస్ క్రీంలు, కేకులు, జెల్లీలు, సలాడ్స్ తయారు చేస్తారు. డ్రాగన్ ఫ్రూట్‌ను పిటాయా, స్ట్రాబెర్రీ పియర్ అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్ పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పాలి. ఇందులో మీ శరీరానికి శక్తినిచ్చే ఫైబర్, ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీంతో పాటు బి1, బి2, బి3 విటమిన్లూ ఉంటాయి. తరచూ మన డైట్‌లో డ్రాగన్ ఫ్రూట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

NCBI ప్రకారం, డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటితో పాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ మెండుగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఈ పండు ఇన్సులిన్ రెస్టిసెన్స్‌ను పెంచుతుంది. డయాబెటిస్ లేని వారు, డ్రాగన్ ఫ్రూట్ తింటే.. షుగర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**గుండెకు మేలు చేస్తుంది..**

మనం తరచుగా డ్రాగన్ ఫ్రూట్ తింటే.. గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్ గుండెను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ విత్తనాలలో ఒమేగా -3, ఒమేగా -9 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. హెచ్‌డీఎల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

**క్యాన్సర్ పేషెంట్స్‌కు మంచిది..**

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ట్యూమర్, యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మహిళలను రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షిస్తాయి. క్యాన్సర్ పేషెంట్స్ డ్రాగన్ ఫ్రూట్ తింటే, వారికి కొంత ఉపశమనం కలిగిస్తుంది.

**కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటాయి..**

డ్రాగన్ ఫ్రూట్ తింటే.. కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్, చెడు కొలెస్ట్రాల్, లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ తగ్గుతాయి. ఇవి మన శరీరంలో ఎక్కువగా ఉంటే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ దీని గింజల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.